




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 207

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 26 డిసెంబరు 2023


## క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్









**పులివెందుల,కలంకౌంటర్ :** పులివెందుల సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

## రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి... ప్రధాని నరేంద్రమోదీతో భేటీ?



**తెలంగాణ, కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో దేశ రాజధానికి వెళ్లనున్నారని తెలుస్తోంది. రేపు సాయంత్రం నాలుగు గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించవచ్చునని తెలుస్తోంది. ప్రధానితో భేటీ అనంతరం ఏఐసీసీ అగ్రనాయకులతోనూ రేవంత్ రెడ్డి సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలు, తెలంగాణ అప్పులు, ఆస్తులు, కేబినెట్ విస్తరణ తదితర అంశాలపై దృష్టి సారిస్తున్నారు.







## ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్ లో మరిన్ని అత్యాధునిక సేవలు







**ఒంగోలు,కలంకౌంటర్ :** ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరో ముందంజ వేసి వైద్యరంగంలో అత్యంత ఉపయోగకరమైన గుండె వైద్యంను ప్రకాశం జిల్లా ప్రజలకు చేరువుగా తీసుకువచ్చింది. ఈ హార్ట్ కేర్ సెంటర్ ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు అత్యంత తక్కువ ఖర్చులో గుండె వైద్యం అందించేందుకు ఉపాస్ డాక్టర్లు ముందడుగు వేశారు. గత రెండేళ్ల క్రితం ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఒంగోలు, ప్రకాశం జిల్లా వాసులకు వైద్యసేవలను అందిస్తున్నారు. ఈ నెల 24న రెండో యూనిట్ ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాలినేని ప్రణీత్‌రెడ్డి, శిద్దా సుధీర్ చేతుల మీదుగా పాత రాజమ్మ హాస్పిటల్ కాంపౌండ్, సంతపేటలో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ మాగుంట శ్రీనివాసలురెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లుగా పేద ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యాన్ని చాలా తక్కువ ఖర్చుతో అందిస్తున్న ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ ఉమాపతి చౌదరిని, ప్రకాష్ చవలని, కాప అనిల్ కుమార్‌ను, అనపర్తి శ్రీనివాసరావును అభినందించారు. నేడు ఉపాస్ హాస్పిటల్ వారు గుండె వైద్యమునకు సంబంధించి ఉన్నత స్థాయి వైద్యం అందించుటకు క్యాథ్‌ల్యాబ్ సేవలతో కూడిన ఈ ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. యాంజియోగ్రామ్ అతి తక్కువ ఖర్చుతో ప్రకాశం జిల్లా ప్రజలకు అందిస్తున్న ఉపాస్ హాస్పిటల్ మేనేజ్మెంట్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చావల మాట్లాడుతూ ఈ హార్ద్ కేర్ సెంటర్ ద్వారా గుండె వైద్యం తక్కువ ఖర్చుతో ప్రకాశం జిల్లా ప్రజలకు అందించేందుకు మేము ముందుకు వస్తున్నా మన్నారు. జిల్లా ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్‌లో యాంజియోగ్రామ్ కేవలం 8000కే చేస్తున్నామని తెలియజేసేం దుకు సంతోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కమీషనర్ యం వెంకటేశ్వరరావు, ఏఎస్పీ కె నాగేశ్వరరావు, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ కె సిల్వన్ రాజ్, హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, అమృత హార్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి కేశవ, పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాస్ హాస్పిటల్ డెరెక్టర్లు మాట్లాడుతూ డాక్టర్ చివుకుల శ్రీధర్ ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్ ఆధ్వర్యంలో ఉపాస్ హార్ట్‌కేర్ నందు అత్యాధునికమైన క్యాథ్‌ల్యాబ్ సేవలు, యాంజియోగ్రామ్, స్టంట్ ప్రొసీజర్లు ఒంగోలు ప్రజలు, ప్రకాశం జిల్లా వాసులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధికి తోడ్పడుతున్న ఉపాస్ హాస్పిటల్ డాక్టర్లు కాకాణి పవన్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ గోనుగుంట్ల, డాక్టర్ పోకూరి శ్రీనివాస్, డాక్టర్ కె సువర్ణ రాజు, డాక్టర్ యు.శ్రీనివాసరావు, ఇతర వైద్య బృందాన్ని డెరెక్టర్‌లు అభినందించారు.



# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దర్శనం చేసుకున్న చిన్ని రామ సత్యనారాయణ



**మంగళగిరి,కలంకౌంటర్ :** మాజేటి గోపాలకృష్ణ ఆహ్వానం తో మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దర్శనం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ.

# జాతీయస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల పయనం



**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** తమిళనాడు రాష్ట్రంలోని వి.ఐ.టి.వెల్లూర్ లో ఈ నెల 26 నుండి 30వ తేదీ వరకు జరుగనున్న 17వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ బాల బాలికల జట్లు పయనమయ్యాయని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దారం దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వల్లే శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, చైర్మన్ డి.నవీన్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అజీజ్, జట్ల సభ్యులకు క్రీడా దుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర జట్లకు ఎంపికైన సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. బాలుర విభాగంలో ఎమ్.సుధానవ్ రవి నందన్ (నెల్లూరు), ఎమ్.రేవంత్, బి.ఎమ్.ఎన్.వి.కార్తీక్, యు.శ్రీష్, పి.వి.చిన్మన్ (ఎన్టీఆర్), వై.తెజిత్ (గుంటూరు), సి.హెచ్.ఎల్.వి.సందీప్ (కాకినాడ), ఎస్.యోజిత్ నాథ్ (కడప) బాలికల విభాగంలో ఏ.ఎస్.వైశాలి, ఏ.ఎస్.ఎమ్.వైష్ణవి (కృష్ణా), జి.మేధ శేషసాయి, ఏ. దివ్య జ్యోతి (కాకినాడ), ఎమ్.మోక్ష (కడప), యు.శ్రీశ్వి (ఎన్టీఆర్), టి.సంహిత (అనంతపురం), జె.వి.ఎమ్.మిత్రవిందా (గుంటూరు)లు ఎంపికయ్యారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ లో కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం వుల్లింగపాలెం చర్చిలో 23 డివిజన్ ఇంచార్జ్ చింత చిన్ని ఆధ్వర్యంలో 200 మంది నీరు పేదలకు క్రిస్మస్ కానుక కింద లిమాజీ మంత్రి కొల్లు రవీంద్ర లి చేతుల మీదులుగా నిత్యవసర సరుకులు అందజేసారు.

# శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహెూత్సవములు



**పెడన,కలంకౌంటర్ :** పెడన పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహెూత్సవములు నేటి నుండి 11 రోజులపాటు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో నలుమూలల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి మొక్కుబడులు చెల్లించుకుంటారు. అమ్మవారికి సిడిబండ్లు అత్యంత భక్తి శ్రద్ధలతో కట్టి మొక్కుబడులు చెల్లించుకుంటారు. పెడన గ్రామ దేవత అయిన శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారికి నైవేద్యాలు చెల్లించి మేళ తాళాలతో పురవీధుల గుండా నిర్వహించే సిడిబండ్లు ఊరేగింపు చూపర్లను ఎంతో ఆకర్షిస్తాయి. ఈ సందర్భంగా 11 రోజులపాటు నిర్వహించే పైడమ్మ అమ్మవారి జాతర మహెూత్సవములకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో తిక్కిశెట్టివీరవెంకట రామ్మోహన్ రావు మరియు పాలకవర్గం సభ్యులు తెలియజేశారు.

# మూడు రోజుల పాటు నిర్వహించిన స్వామినాథ స్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు చిన్న కంచిలో ముగిశాయి

**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** విజయవాడ రూరల్ మండలం నున్నలో చిన్న కంచిగా ప్రసిద్ధి చెందిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామీజీ ఆలయ ప్రాంగణంలోని స్వామినాథ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రెండో బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామినాథ స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. చిన్న కంచి కంచి ట్రస్టీ మొక్కపాటి శర్మ సమక్షంలో గత మూడు రోజులుగా పలు సంప్రదాయ పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామినాథ స్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. రెండో రోజైన ఆదివారం రాత్రి స్వామి వార్ల కల్యాణోత్సవం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. చివరి రోజైన మంగళవారం చిన కంచి ట్రస్టీ మొక్కపాటి శర్మ వేద పాఠశాల విద్యార్థులతో కలిసి పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేదపండితులు స్వామివారికి చక్రస్నానం చేసి వసంతోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామినాథ స్వామి ఆలయ నిర్మాణ దాతలు మాగంటి సత్యనారాయణ మూర్తి, మధురావు తదితరులు వేద పాఠశాల విద్యార్థులను ఘనంగా సన్మానించారు.



# మ్యాచ్ల నిర్వహణకు 6 టెన్నిస్ కోర్టులను సిద్ధం

**విజయవాడ,కలంకౌంటర్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డా.పి.వీర బ్రహ్మచారి తెలిపారు. ఈ టోర్నమెంట్ లో దక్షిణ మండలంలోని సుమారు 56 విశ్వ విద్యాలయాల జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. 27వ తేదీ ఉదయం 10 గంటలకు వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.జ్ఞాన మణి అధ్యక్షతన ప్రొ.కె.హేమచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. 30వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ముగింపు కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటికే 5 విశ్వ విద్యాలయాల జట్లు నగరానికి చేరుకున్నాయని బ్రహ్మచారి వివరించారు. మ్యాచ్ల నిర్వహణకు 6 టెన్నిస్ కోర్టులను సిద్ధం చేసినట్లు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణకు ఆంధ్ర లయోల కళాశాల యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని, యూనివర్సిటీ తరపున కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 27వ తేదీ 20మ్యాచ్లు, 28వ తేదీ 24 మ్యాచ్లు, 29వ తేదీ 8 మ్యాచ్లు, 30వ తేదీ సెమీ ఫైనల్స్, ఫైనల్స్ జరుగుతాయన్నారు. మ్యాచ్లు ప్రతిరోజు ఉదయం 7గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. కృష్ణా విశ్వ విద్యాలయం ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టోర్నీ లేదా అఖిల భారత అంతర విశ్వ విద్యాలయాల టోర్నీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాథర్ డా.జి.ఏ.పి.కిషోర్, కృష్ణా విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.జె.నవీన లావణ్య లత, అకాడమిక్ ఆఫీసర్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) డా.ఎన్.శ్రీనివాసరావు, కన్వీనర్ డా.జె.వి.నాగేంద్రప్రసాద్, ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.ఈ.త్రిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణం 22 వ వార్డు సుల్తాన్ మొహిద్ది నగర్ లో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. పార్టీ నాయకులతో కలిసి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను వివరిస్తూ, రాబోయే ప్రభుత్వంలో చేపట్టబోయే పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి జరగబోయే లబ్ధిని అంకెల రూపంలో నాగేశ్వరరావు వివరించారు. ముఖ్యంగా కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని... సొంత ఇల్లు, కారు ఉన్నాయని... ఇంకా అనేక కారణాలు చూపించి ప్రభుత్వ పథకాలు నిలిపి వేస్తున్నారని వృద్ధులు,మహిళలు నాగేశ్వరరావు కి తెలిపారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన మూరు?డు జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా తొలగించుకుందామని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు భాస్కరుని సుధాకర్, నాయకులు రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, మోదడుగు వెంకటేశ్వర్లు, చుండూరి శీను, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ, కొత్తూరు వెంకట సుధాకర్, మధిర మధు, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, సయ్యద్ జియావుద్దీన్, సయ్యద్ అహ్మద్ భాషా, షేక్ ఫాజిల్, పఠాన్ షాకత్, షేక్ నజీర్, షేక్ ఖాదర్ బాషా, కాకుమాని మాల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు...

# బీజేపీ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది

● ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ,కలంకౌంటర్ :** బీజేపీ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నా రు. సోమవారం బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి మీడియాతో మా ట్లాడుతూ ఏపీలోని గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తుందని, బీజేపీ అభివృద్ధి నిరోధకంగా పనిచేస్తు ందని రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుందన్నారు. గ్రామ సడక్ యోజన వంటి గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి. సమాజంలోని అట్టడుగు ప్రజలకు సంక్షేమం అందించడమే బీజేపీ లక్ష్యం. కేంద్ర నిధులు గ్రామాలకు చేరకపోతే ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. ఏపీ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కేంద్రం ఇచ్చిన నిధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

**అటల్ బిహారీ వాజ్‌పేయి రాజనీతి కలిగిన వ్యక్తి :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మాజీ ప్రధాని వాజ్ పాయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పురందేశ్వరి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీలో చేరిన పలువురు నేతలకు పురందేశ్వరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి రాజకీయ నాయకుడు కాదని, రాజనీతి కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అందరినీ కలుపుకొని పోయే వ్యక్తి వాజపేయి అన్నారు.

# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి

**సింగరాయకొండ,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా సింగరాయకొండ లో కెనాన్ ప్రేయర్ చర్చ్ నందు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి. క్రిస్మస్ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభు చూపించిన ప్రేమ, కరుణ, శాంతి మార్గాల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన అన్నారు. తోటి వ్యక్తులపై ప్రేమ చూపించాలని డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. అక్కడికి విచ్చేసిన వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లుతదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాజ్పేయి జయంతి



**కందుకూరు,కలంకౌంటర్ :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా స్థానిక భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ కార్యాలయం లో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాజ్పాయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, నియోజకవర్గం కో ఇంఛార్జి జొన్నాదుల సురేష్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి చుండి మురళీధర్ ఉపాధ్యక్షులు నాయుడు బొర్రా కోటేశ్వరరావు, కోశాధికారి చిన్ని పాండురంగయ్య, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, ఘట్టమనేని హరి బాబు, తానికొండ కోటయ్య తుమ్మపూడి శివమహేశ్వరరావు గొడ్డటి రాఘవ కవర్తపు మల్లికార్జునరావు క్రొత్త శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# అనివేటి మండప నిర్మాణానికి రూ 25,111/-లు విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆరు కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణం అద్భుతంగా నిర్మితమై జీర్ణోదరణ జరిగింది. ఆలయ ముందు భాగంలో నిర్మించే అనివేటి మండపం నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. సోమవారం పిడికిటి మాల్యాద్రి ధర్మపత్ని ఇందిర రూ 25,111/-లు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారికి వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా త్రిపురమల్లు వాణి వెంకట్



**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా త్రిపురమల్లు వాణివెంకట్ ను జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరి ప్రకటించారు. ఈ సందర్భంగా వాణివెంకట్ మాట్లాడుతూ తనను మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను స్పందించి ఎక్కువ మంది మహిళలు బిజెపి మహిళా మోర్చా లో పాల్గొంటున్నారని ఆమె అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు మోదీ కి ధన్యవాదాలు తెలుపుతూ బిజెపిలోకి రావడం జరిగిందని ఆమె అన్నారు. సుకన్య ముద్ర లోన్స్, విశ్వకర్మ యోజన ఇలాంటి పథకాలు ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, మహిళల కోసం ప్రధానే మంత్రి మోదీ అనేక పథకాలను ప్రవేశపెట్టారని ఆమె అన్నారు. మరలా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని, ప్రధానమంత్రి మోడీ కావాలని తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వాణి వెంకట్ తెలిపారు. వాణి వెంకట్ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర గారికి మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి గారికి మిగిలిన కార్యవర్గ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండ్లపాటి స్వరూపారాణి, ఈదర శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా జోనల్ ఇన్చార్జి చిగురుపాటి లక్ష్మి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ, మహిళా మోర్చా కోశాధికారి బొల్లపల్లి ప్రకట శ్రీదేవి, భీమినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టిబండి పుస్తకం ఆవిష్కరణ



**ఒంగోలు, కలంకౌంటర్ :** డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రచించిన "మట్టిబండి" దీర్ఘకవితను డాక్టర్ గాలి గుణశేఖర్ "మన్ వండి" పేరుతో తమిళంలోనికి అనువదించగా, దానిని తిరుపతి సి.పి.ఐ.ఆఫీసులో పంచసహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ సోమవారం ఆవిష్కరించారు. ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు గారు నిర్వహిస్తున్న "విశ్వశ్రీ సాహితీ సమాఖ్య" ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.దామోదరనాయుడు అధ్యక్షత వహించిన ఈసభలో అవధాని ఆముదాల మురళి 'మట్టిబండి' గురించి, ఆచార్య మేడిపల్లి రవికుమార్ మట్టిబండి పై సమీక్షల పుస్తకం 'వరదగుడి'గురించి ప్రసంగించగా అనువాదకులు డాక్టర్ గుణశేఖర్ తమిళ 'మన్ వండి'ని పరిచయం చేశారు.. శ్రీమతి తేళ్ళ అరుణ పుస్తకాలను ప్రస్తుతించగా, డాక్టర్ నూనె అంకమ్మరావు ఆదినారాయణను, డాక్టర్ బీరం సుందరరావు గుణశేఖర్ ను సభకు పరిచయం చేశారు. సభలో ఆచార్య సర్వోత్తమరావు, ఆచార్య కె.దామోదరనాయుడు, ఆచార్య దావులూరి కృష్ణకుమారి, నాదెండ్ల శ్రీమన్నారాయణ, గంగి సుహాసిని,గంగిశెట్టి శివకుమార్,రమణ, వేంకన్నరావు, మస్తానమ్మ, కృష్ణవేణి,కరణం విమల,సాకం నాగరాజు, ఏనుగు అంకమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భారత రామాయణ భాగవతాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి ఆత్మానంద స్వామీజీ



**కందుకూరు,కలంకౌంటర్ :** భారత రామాయణ భాగవతాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆత్మానంద స్వామీజీ అన్నారు. కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలంలో సమర్థా ఫౌండేషన్ తరపున లింగసముద్రంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో హిందూ ధార్మిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.శ్రీ శ్రీ ఆత్మనంద స్వామి జి హిందూ ధర్మం యొక్క గొప్పతనం సనాతన ఆచారాలు గురించి,రామాయణ,మహాభార, భాగవతాల్లో ధర్మం గురించి, సత్యం గురించి వివరించారు. విద్యార్థిని విద్యార్థులకు నైతిక విలువలు గురించి, ధ్యానం గొప్పతనం గురించి, మహాత్ములు జీవిత చరిత్ర గురించి వివరిం చారు. మహాత్ముల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినీ విద్యార్థులు ఎదగాలని వారికి సూచించారు. తదుపరి ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విచ్చేసి భక్తులకు కంకణదార ములు విభూతి ప్యాకెట్ ఇచ్చి ఆత్మానంద స్వామి ఆశీర్వదించారు.తదుపరి మొగిలిచర్ల గ్రామంలోని దత్తాత్రేయ స్వామిదర్శించుకుని అన్నప్రసాదానికి విరాళం అందజేశారు.

# అంగరంగ వైభవం గా ప్రమాణ స్వీకార మహోత్సవం






**ఏలూరు,కలంకౌంటర్ :** ఏలూరు జిల్లా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవం గా నిర్వహించారు.గౌరవ అధ్యక్షుడు గా నంగులూరి సత్యనారాయణ, అధ్యక్షుడు గా గూడవల్లి శ్రీనివాస్,కార్యదర్శి గా వంకాయల శ్రీనివాసరావు, కోశాధికారి గా కంచర్ల పాండు రంగారావు, సహాయ కార్యదర్శి గా రేవూరి శివ శంకర వర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ముఖ్య అతిధులు గా వాసవి సత్ర సముదాయములు అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు ఇల్లూరి లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుండూరి ఉమా తదితరులు పాల్గొన్నారు. పేద ఆర్యవైశ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు గ్రైండర్లు పంపిణీ చేశారు.










# క్రిస్మస్ వేడుకల్లో పేర్ని కిట్టు

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

# మహాసభ ఔన్నత్యం పెంపొందించే సమర్థత ఉంది

- రాష్ట్రంలో అందరివాడు గా గుర్తింపు తెచ్చుకున్నారు
- సమాజ హితం కోసం పత్రిక సేవలు
- కలం కౌంటర్ రవికుమార్ కు చేయూత ఇస్తాం
- వాసవి సత్ర సముదాయములు జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఇల్లూరి లక్ష్మయ్య, చుండూరి ఉమా స్పష్టం















**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** ఎంతో చరిత్ర కలిగిన ఆర్యవైశ్య మహాసభ ఔన్నత్యం పెంపోందించే సమర్ధత, పట్టుదల వున్న రవికుమార్ కు మహాసభ రాష్ట్ర కార్యవర్గం లో సముచిత ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామం అని వాసవి సత్ర సముదాయములు జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లూరి లక్ష్మయ్య, మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుండూరి ఉమా అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ గా నియమితులైన కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ కు అన్ని రకాలుగా చేయూత అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తన పత్రిక ద్వారా అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ, సమాజ హితం కోసం అన్ని వర్గాలను కలుపుకు వెళుతూ అందరివాడు గా గుర్తింపు పొందిన రవికుమార్ ను అభినంధించేందుకు మచిలీపట్నం రావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ పత్రిక అభివృద్ధి కి అండగా నిలవాలని తద్వారా మరింత సేవలు సమాజానికి ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా పత్రిక నిర్వహణ లో రాజీ పడకుండా, చక్కటి కథనాలు అందిస్తూ, సంఘాలకు దన్నుగా నిలుస్తున్న కలం కౌంటర్ పత్రికకు అండగా ఉంటానని తెలిపారు.ఆదివారం మహాసభ పి ఆర్ ఓ గా నియమితులైన సందర్భంగా మచిలీపట్నం రవికుమార్ నివాసానికి వచ్చి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు,ఇల్లూరి లక్ష్మయ్య, చుండూరి ఉమా లు మాట్లాడుతూ పత్రిక ద్వారా అన్ని రంగాల్లో వున్న సేవకుల్ని, అన్ని సంఘాలకు ప్రాధాన్యం ఇస్తూ అందరి మన్ననలు పొందడం అభినందనీయం అన్నారు. పత్రికా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు పొంది సక్సెస్ సాధించిన పత్రికగా కలం కౌంటర్ పత్రిక నిలిచిందన్నారు. తొలుత అతిధులకు రవికుమార్ సన్మానం చేసారు.పాల్గొన్నవారు... అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యే శ్వరరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్, కార్పొరేటర్లు దింటకుర్తి సుధాకర్, కో ఆప్షన్ సభ్యులు తుమ్మలపల్లి జగన్నాధం, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీ కృష్ణ, ఆర్యవైశ్య సమాజం ప్రధాన కార్యదర్శి గుడివాడ మెహెర్ ప్రసాద్, సమాజం కార్యదర్శి కొప్పర్తి రవి శంకర్, గాంధీ విద్యాలయం కార్యదర్శి ధోరడ్ల హేమ ప్రకాష్,వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వెచ్చా గుప్తా, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఉపాధ్యక్షుడు సామా కాంతారావు, హోల్ సేల్ మార్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి జల్లూరి గోపీ,ఆర్యవైశ్య సమాజం ఉపాధ్యక్షులు మానేపల్లి సత్యనారాయణ,తుమ్మలపల్లి శ్రీనివాస్, వైసీపీ నాయకులు ఎస్ ఎన్ గుప్తా,వాసవి క్లబ్ ఐ పి సి యండూరి సురేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు అన్నం అశోక్,ప్రముఖ వ్యాపారి పల్లపోతు శ్రీ రంగనాయకులు,టాక్స్ కన్సల్టెంట్ ఉడత్తు శ్రీనివాసరావు, జయవరపు ప్రసాద్, పద్మ నాభుని శేఖర్,యండూరి శ్రీను తదితరులు.













పులివెందులలో ఇటీవలే కుమారుని వివాహం చేసిన వైఎస్ఆర్సిపి నాయకుడు నల్లచెరువుపల్లి రవి ఇంటికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్.
–పులివెందుల,కలంకౌంటర్ :

# క్రిస్మస్ వేడుకల్లో వెలంపల్లి



**విజయవాడ,కలంకౌంటర్ :** క్రిస్మస్ పండుగ సందర్భంగా 49వ డివిజన్, ఫ్రైజార్ పేట, తెలుగు బాప్టిస్టు చర్చ్ నందు నిర్వహించిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న మాజీ మంత్రి శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరా వు. ఈ కార్యక్రమంలో బూదాల శ్రీనివాస్ , గౌడిపేరు సుధీర్, పునురి సతీష్ రాజ్ , జమ్మలమడుగు మార్క్ , తదితరులు పాల్గొన్నారు

# పలు చర్చిల్లో ప్రార్థనల్లో వెలంపల్లి









**విజయవాడ,కలంకౌంటర్ :** క్రిస్మస్ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం లోని పలు చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని చర్చి పాస్టర్లకు సంఘ సభ్యులకు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




రండి! దర్శించండి! తరించండి!

దేవాదాయ ధర్మాదాయశాఖ

## శ్రీ పైడమ్మ అమ్మవారి దేవస్థానం

కృష్ణాజిల్లా, పెడన పట్టణం



## జాతర మహోత్సవముల ఆహ్వానము



భక్తాగ్రేసరులారా! స్వస్తిశ్రీ చాంద్రామాన శ్రీ శోభకృత్ నామ సంవత్సర మార్గశిర శుద్ధ పూర్ణిమ ది. 26-12-2023 మంగళవారం నుండి ది.05-01-2024 శుక్రవారం వరకు కృష్ణాజిల్లా, పెడన పట్టణములో వేంచేసియున్న శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు జరుగును. కావున భక్తులెల్లరు ఉత్సవములో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలందులకు కోరుచున్నాము.

కార్యక్రమములు :

ది. 17-12-2023 : ఆదివారం శ్రీ పైడమ్మ అమ్మవారు దేవస్థానము నుండి రంగులు అలంకరణ నిమిత్తము బందరు వెళ్ళును.

ది. 18-12-2023 : సోమవారం నుంది ది.26-12-2023 మంగళవాం వరకు శ్రీ అమ్మవారి ఘటం పెడన పుర వీధులలో ఊరేగింపు జరుగును.

ది. 26-12-2023 : ది.26-12-2023 మంగళవాం ఉ॥ 11-00 గం.లకు శ్రీ అమ్మవారు బందరు నుండి ఊరేగింపుతో బయలుదేరి పెడనలో గల ఆలయములో శ్రీ అమ్మవారిని ది.27-12-2023 బుధవారం ఉదయం ప్రవేశపెట్టుట.

ది. 04-01-2024 : గురువారం రాత్రి 7-00 గం.లకు శ్రీ అమ్మవారి "తెప్పోత్సవము" జరుగును.

ది. 05-01-2024 : శుక్రవారం రాత్రి శ్రీ పైడమ్మ అమ్మవారిని పెడన పురవీధులలో మంగళ వాయిద్యములతో, విద్యుత్ దీపాలంకరణ వగైరాలతో గ్రామోత్సవము నిర్వహించబడును.

ది. 06-01-2024 : శనివారం శ్రీ అమ్మవారి ఉయ్యాల సేవ ఉదయం 10 గంటలకు నిర్వహించబడును.

ది. 12-1-2024 శుక్రవారం ఉదయం 11 గం.ల నుండి "అన్నసమారాధన" జరుగను.
అన్న సమారాధనకు ధన, వస్తు రూపేణ విరాళములు ఇచ్చు భక్తులు దేవస్థానము వద్ద ఇవ్వగలరు.

ట్రస్టు బోర్డు సభ్యులు :
శ్రీ తోట సాంబశివరావు, శ్రీ శిరిశెళ్ల వెంకట సత్యనారాయణ, శ్రీ చాకరజాముల భగవాన్, శ్రీమతి శ్రీకాకుళపు నాగమణి, శ్రీమతి కోడూరు కోమలి, శ్రీమతి చిల్లిముంత నాగమణి. శ్రీ దాసు శ్యామ్ అసాది, శ్రీ దాసు లీలా ప్రకాష్, అసాది.

శ్రీ అమ్మవారి సేవలో...

దాసు వాయునందనరావు, వ్యవస్థాపక ధర్మకర్త

శ్రీ మేడేపల్లి విజయరాజు, ఉప కమీషనర్, దేవదాయ శాఖ, కాకినాడ

తిక్కిశెట్టి వీర వెంకట మోహన్‌రావు M.Com., కార్యనిర్వహణాధికారి


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com